17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 26 మే 2024 పేజీలు 8

## కౌంటింగ్ విధులు

# సమర్ధవంతంగా నిర్వర్తించాలి

- ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలి
- ఏ చిన్న పొరపాటుకు తావివ్వరాదు
- కౌంటింగ్ హాల్‌లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా శనివారం బంజారా హిల్స్ లోని కొమరం భీమ్ భవనంలో మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, ఏ ఆర్ ఓ లకు కౌంటింగ్ ప్రక్రియ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపును

మిగతా 4లో



## అభివృద్ధి పనుల్లో

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమా ణాలు పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు విని యోగంలో ఉండే విధంగా చేయాలని బిఎన్ రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో జరు గుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శనివారం కార్పోరేటర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని పనులు పూర్తయిన తర్వాత ఎలాంటి లీకేజీలు కాని ఇత ర ఇబ్బం దులు కాని తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమం లో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# వర్షాకాల ప్రణాళికకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి!

## అధికారులకు ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వర్షాకాల ప్రణాళికలకు అవసరమైన ప్రతిపాద నలు సిద్ధం చేసి పంపించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి జలమండలి అధికారులని ఆదేశించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఆయన.. డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారు లతో శనివారం సమావేశం నిర్వహించారు. డివిజన్ల వారీగా ఉన్న మ్యాన్ హోల్స్, డీప్ మ్యాన్ హోల్స్, నీళ్లు నిలిచే ప్రాంతాలు తదితర అంశాలను అధికారులను ఎండీ అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే మ్యాన్ హోల్స్ మరమ్మతులకు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాల ప్రణాళికలకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. స్టోర్స్ లో సరిపడా సామగ్రి ఉందో లేదో చూసుకోవాలని.. ఇంకా ఏమైనా అవసరం అయితే.. ముందే తెప్పించుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి కావాల్సిన భద్రతా పరికరాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ కావాల్సిన సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాలు ప్రారంభమైన తర్వాత.. రోజూ వాటర్ లాగింట్ పాయింట్స్ దగ్గరికి వెళ్లాలని తెలిపారు. మేనేజర్ లేదా సిబ్బంది రోజూ వెళ్లి పర్యవేక్షించాలన్నారు. అన్ని డివిజన్లలో మ్యాన్ హోల్స్ పై సేఫ్టీ గ్రిల్స్, హెచ్చరిక బోర్డులు, రెడ్ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప

మిగతా 4లో

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## –మండలంలో 20అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 25) : అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన పాఠశాలలో త్వరితగతిన మౌలికవసతుల కల్పన పనులను పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు అన్నారు. మండలంలోని దేవునిఎర్రవల్లి, గొల్లపల్లి, కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మొదటి విడతలో 20పాఠశాలలు ఎంపికయ్యాయని, పాఠశాల పునః ప్రారంభంలోపు ఆదర్శ పాఠశాలలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. మౌలిక వసతులైన మరుగుదొడ్లు, కరెంట్ సరఫరా, ఎలక్ట్రిషన్ వివిధ పనుల గురించి ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం... ఎంపిక చేసిన అన్ని అదర్శ పాఠశాల భవనలో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంఈవో సయ్యాద్ అక్బర్, ఎంపీడీవో హిమాబిందు, డీఈఈ, ఏఈఈ, ఎంఎన్‌వో, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, సీఆర్పీలు కృష్ణ, శంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీ చెక్‌పోస్టును మార్చి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ చౌరస్తాలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ప్రజలకు ఇబ్బందిగా మారిన చెక్‌పోస్టును మార్చి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభంలు అన్నారు. ఈ మేరకు శనివారం చెక్‌పోస్ట్ సమస్యను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్‌ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్య గతంలో లేకపోయేదని, అప్పుడు సిగ్నల్ లేకున్నా చెక్‌పోస్టును నిర్మించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాఫిక్ గణనీయంగా పెరిగిందని, చెక్‌పోస్టును వేరే చోటకు తరలించాలన్నారు. రోజు ప్యాణించే వేలాది వాహనదారులకు ఇబ్బందిగా ఉందని, సాధ్యమైనంత త్వరగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జాయింట్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు రశీదు తీసుకోవాలి

## –డివిజన్ సహాయ సంచాలకులు డి.రమాదేవి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 25) : విత్తనాల కొనుగోలులో రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని చేవెళ్ల డివిజన్ సహాయ సంచాలకులు డి.రమాదేవి అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి, దేవునిఎర్రవల్లి గ్రామాల్లో శనివారం విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలు కొనేముందు జాగ్రత్తగా పరిశీలించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. లూజు సంచులో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్లు, బిల్లులు పంట పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్లపై ఉన్న



వివరాలను మ్యానుఫాక్చర్, ఎక్స్పైరీ తేదీలను తప్పనిసరి చూసి కొనుగోలు చేయాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈసమావేశంలో మండల వ్యవసాయాధికారిణి జి.తులసి, విస్తరణాధికారి కె.రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 25): మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పనులను మహిళా సంఘాల ద్వారా అప్పగించడం జరుగుతుందని ఏపీఎం కవిత తెలిపారు. శనివారం పత్రికా ప్రకటనలో తెలుపుతూ.... మండల సమాఖ్యకు 53 పాఠశాలల ఓ విద్యార్థికి రెండు జతల 11,375 కుట్టాల్సి ఉందని 4 728 బేళ్ళ క్లాత్ మండలానికి కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. భాగంగా ఒక్కో యూనిఫామ్ జత 50 రూపాయలు అందించనుందని వివరించారు. స్కూల్ యూనిఫామ్స్ కొట్టడానికి మండలాల్లో నాలుగు క్లస్టర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని తిమ్మాపూర్, లేమూర్, కందుకూర్ పులిమామిడి ఒక్కో క్లస్టర్ నందు 15 నుండి 20 మంది టైలర్లను గుర్తించి కుట్టు మిషన్లతో సహా మహిళా శక్తి శిక్షణ కేంద్రం నందు కుట్టుటకు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





## పైప్ లైన్ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 25):శ్రీరామ కాలనీలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు శ్రీరామ కాలనీ పరిధి శ్రీరామ హిల్స్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ వర్క్స్ అధికారులతో శనివారం 500మీటర్ల పొడవున,220ఇంచుల పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు శ్రీరామ కాలనీలో దిగువ నుండి ఎగువన ఉన్న శ్రీరామ హిల్స్ ప్రాంతం ప్రజలకు మంచినీటి కొరత పెద్ద సమస్యగా మారిందన్నారు.వాటర్ వర్క్స్ అధికారుల సహకారంతో మంచినీటి పైప్ లైన్లను వేయడంతో అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించింది అన్నారు.వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి అయితే శ్రీరామ కాలనీలో మంచినీటి సమస్యకు కొరత ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్,స్వామి కృష్ణారావు,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



అందరికీ నమస్కారం ఈరోజు ఆమనగల్ మండ లంలోని ఆమనగల్ పట ్టణంలో ఉన్న అధికృత డీలర్ల షాపులను తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా సూర్య అగ్రి షాప్, శ్రీ మహేంద్ర ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ తనిఖీ చేయడం జరిగింది. విత్తనాలు, ఎరువులు, పురుగు మం దులకు సంబంధించిన ఇన్వాయిసులు ,బిల్లులు మరియు రైతులకు మం జూరు చేసిన బిల్లులు పరిశీలించడం జరిగింది. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి అరుణకుమారి, డీలర్లు సురేష్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఆమనగల్ ,మేజర్ న్యూస్( మే 25)

# మీర్పేట్ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 25): మీర్పేట్ లెనిన్ నగర్ లోనున్న శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల లెనిన్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామి వారికి అభిషేకం స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలో మాజీ మంత్రి మహేశ్వర నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్మాణ దశలో ఉన్న హై స్కూల్ బిల్డింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... రాబోయే విద్యా సంవత్సరం లోపు మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టులకు ఆదేశించారు. చేపట్టే పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో పాల్గొన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప,నగరపాలక సంస్థ అధికారులు డి.ఈ.ఈ వెంకన్న, ఏ.ఈ.ఈ శ్రీనివాసులు, నాయకులు రాజు గూడు, లక్ష్మణ్ ముధిరాజ్,శ్రీను నాయక్,భూపేశ్ గౌడ్,అవినాష్, రాజు కుమార్, కాలనీవాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి - పి ఎం.పి డాక్టర్లపై దాడులు ఆపాలి

**- శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లు అందించి జీవనోపాధి కల్పించాలి - ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం1000 గంటల శిక్షణ పూర్తయిన వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించింది - రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల**



కర్మన్ ఘా ట్, మేజర్ న్యూస్ : రాష్ట్ర కార్యాలయములో తెలంగాణ కమ్యూనిటీ ప్యారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యములో ముఖ్య సమావేశము శనివారం జరిగింది. ఆ సమావేశానికి ముఖ్య అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్ హుక్కుల హాజరైనారు. సమావేశములో ఆర్.ఎం.పి., పి ఎం.పి సమస్యలపై చర్చించి గత 2 నెలల నుండి వైద్యులపై నకిలీ వైద్యులనీ అపవాదు మోపి దాడులు చేస్తున్న నేపథ్యములో రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పి ఎం.పి లను నకిలీ వైద్యులుగా పిలుస్తూ వారిని అవమానపరుస్తూ వారి గౌరవాన్ని కించపరుస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దాడులను వెంటనే ఆపివేయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వము 2008లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ది వంగతవై.యస్. రాజశేఖర్ రెడ్డి ఆర్.ఎం.పి, పి ఎం.పిలను వైద్యులుగా గుర్తించి 2008లో శిక్షణ నిమిత్తం ఒక జి.ఓను విడుదల చేయడము జరిగిందనీ గుర్తు చేశారు. ఆ జి.ఓ ఆధారముగా ప్రభుత్వము గవర్నమెంట్ జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో 1000 గంటల శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. దురదృష్టశాతు రాజశేఖర్ రెడ్డి అకాల మరణము ద్వార శిక్షణలు మధ్యలో ఆపివేయడం జరిగిందన్నారు.. కాని నకిలీ వైద్యులుగా ముద్రిస్తున్న వారిపై ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము చర్య తీసుకోవాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖమంత్రివర్యులు, దామోదర్ రాజనర్సింహ మరియు రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు సినిమా ఫోటో గ్రఫీ శాఖామంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఈ వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత 2 నెలల నుండి వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని మరియు గత ప్రభుత్వ జి.ఓను వెంటనే అమలు చేస్తూ గుర్తింపు కార్డులు ఇచ్చి, శిక్షణ పూర్తి చేసిన వారికి వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చి జీవనోపాధి కల్పించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశములో రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పీటర్ బీరెల్లి పాల్గొన్నారు.

# పెళ్లి రోజు వేడుకలతో మానసిక ప్రశాంతత

**అనంతోజు బ్రహ్మాచారి విమల వివాహ వేడుకలో కౌలె జగన్నాథం**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనేటి ఉరుకుల పరుగుల జీవితంలో పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, వయస్సు పెరుగుతున్న కొద్ది ప్రశాంత జీవనం కోసం, మానసిక ప్రశాంతత కోసం పరితపించాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మాచారి విమల దంపతుల 29వ వివాహ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమంలో కౌలె జగన్నాదం పాల్గొని దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ద్వారా బంధు మిత్రులందరిని కలుసుకోవడంతో పాటు వారి ఆశీస్సులు పొందడం పట్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ వేడుకల్లో మహాసభ గౌరవాధ్యక్షులు తల్లోజు చెన్నయాచారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, సతీష్చారి, ఐక్య సంఘం రాష్ట్ర కోశాధికారి ఎర్రోజు రవిచారి, బాలానగర్ మండలాధ్యక్షుడు సుతారి చిరంజీవి, మల్కాజ్గిరి



మండలాధ్యక్షుడు బంగారు మల్లేష్, కోశాధికారి అనంతోజు శ్రావణ్కుమార్, అశోక్చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎక్కువ చదివి తక్కువ రాయాలి

## - రచయితలకు లోకేశ్వర్ సూచన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రచయితలు ఎక్కువ చదివి తక్కువ రాయాలని, ఒక జీవితంలో అనేక జీవితాల అనుభవాలను సంపాదించుకోవాలని ప్రముఖ రచయిత పరవస్తు లోకేశ్వర్ సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఏర్పాటుచేసిన పరిణతవాణి కార్యక్రమంలో ఆయన స్వీయ జీవిత, సాహిత్య విశేషాలతో కూడిన ప్రసంగం చేశారు. హైదరాబాద్ పాతనగరంలో 1951 లో జన్మించానని, చిన్నప్పటి నుంచి ఇంట్లో చదివే వాతావరణం ఉండటంవల్ల పుస్తకాలు విపరీతంగా చదివే అలవాటు వచ్చిందని, పాఠ్యపుస్తకాల పట్ల ఎంత అనాసక్తి ఉన్నా ఇతర పుస్తకాలను మాత్రం అసంఖ్యాకంగా చదివానని తెలిపారు.పాత నగరంలోని గుణవర్ధక పుస్తక భాండాగారం లో తాను చదివిన పుస్తకాలు, గ్రంథాలయోద్యమ స్ఫూర్తి తన వ్యక్తిత్వాన్ని మలిచాయని లోకేశ్వర్ తెలిపారు. సాహసోపేతంగా దేశ దేశాలు సంచరించి, తెలియని భాష, మనుషుల మధ్య గడిపి అపూర్వమైన అనుభవాలు మూటగట్టుకున్నానని అన్నారు. చదవడానికి ఇచ్చిన ప్రాముఖ్యం రాయడానికి ఇవ్వకపోవడం అనే స్వభావం వల్ల 50 ఏళ్ల వయసులో మాత్రమే రచనలు ప్రారంభించాలని,తెలంగాణ ఉద్యమ చరిత్ర ,సలాం హైదరాబాద్, కల్లోల కలల కాలం, చార్మినార్ కథలు, శాలిబండ కథలు, యాత్ర చరిత్రలు మొదలైన రచనలు తనకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయని అన్నారు.పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ డాక్టర్ సి.నారాయణరెడ్డి 1994 లో ప్రారంభించిన పరిణతవాణి ప్రసంగ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమైందని, ప్రసంగ వ్యాసాలను సంపుటాలుగా పుస్తక రూపంలో పరిషత్తు అందిస్తున్నదని తెలిపారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ లోకేశ్వర్ అరుదైన వ్యక్తి అని, సృాఎజనాత్మక రచయిత గానే కాకుండా హైదరాబాద్ నగర సాంఘిక చరిత్రకారునిగా ప్రత్యేక కృాఎషి అందించారని తెలిపారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మా నాయక్ సమావేశకర్తగా వ్యవహరించారు.

## జీవితాన్ని జయించిన అశ్వాపురం వే ణుమాధవ్...!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః అశ్వాపురం వేణుమాధవ్ జీవితాన్ని జయించిన వికాస చిరునామా.ఆకాంక్ష క్యాటరర్స్ అధినేత. 'జీవితాన్ని జయించండి'–ఇది మా ఆకాంక్ష అనే వ్యక్తిత్వ వికాస పుస్తకాన్ని వెలువరిం చారు.నవ్వు ఆరోగ్యకరమని అంటాడు ఈ విజేత. మీరు చేసే పనిని దైవంగా భావిస్తే విజయాలు మీ ఖాతాలో పడతాయని హామీ ఇస్తున్నాడు. ఆత్మవిమర్శ విజయానికి బాసటగా నిలుస్తుందంటాడుటైం మేనేజ్మెంట్తో ముందుకు పోవాలంటాడు వే ణుమాధవ్.కాలాన్ని కొనగలమా, యుద్ధం అనివార్యం, కష్టపడి కాదు ఇష్టపడి చేయాలి, కష్టాలను పరిచయం చేయండి, మన యాటిట్యూడ్ మన సక్సెస్ ..ఇలా పలు అంశాలపై ప్రాక్టికల్ గా ఉపయోగపడే టిప్స్, అనుభవాలు ఈ పుస్తకంలో కోకొల్లలుగా ఉన్నాయి.జీవితాన్ని అట్టడుగునుంచి చూసిన వ్యక్తి వేణుమాధవ్. కష్టాలను దాటుకుని, కన్నీళ్ళను దాటుకుని ,కృషిని నమ్ముకుని, పట్టుదలను మదినిండా నింపుకుని ,నమ్ముకున్న ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్ళాడు. అశ్వాపురం వేణుమాధవ్ మనసులోని ఆలోచనలను జీవితాన్ని జయించండి పుస్తకంగా తీసుకువచ్చారు. ఇది మనలో స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహంలేదు!

## సీఎం రేవంత్రెడ్డిని కలిసి బీజేఎంసీ నూతన మేయర్, డిప్యూటీ మేయర్లు

గండిపేట్, మేజర్న్యూస్ (మే 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన మేయర్గా బాధ్యతలు తీసుకున్న మేయర్ లతా ప్రేమ్గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డిలు సీఎం రేవంత్రెడ్డిని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ ముఖ్య సలహదారుడు వేం నరేందర్రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్రెడ్డి సహకారంతో కార్పోరేషన్ను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ మేరకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**త్రినేత్ర ఆంజనేయ స్వామి సన్నిధిలో ముద్దగౌని సతీష్కుమార్**



వనస్థలిపురం–మేజర్న్యూస్ఃరోజులో కొంత సమయం దైవ సన్నిధిలో గడపడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఎంతో విశిష్టమైన సాహెబ్నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామి వారిని కొలిస్తే స్వామి వారి అనుగ్ర హం పొందవచ్చని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే సాహెబ్నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి దర్శనం పుణ్య కార్యం అన్నారు. బిఎన్రెడ్డినగర్ డివిజన్ సాహెబ్నగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ముద్దగౌని సతీష్కుమార్గౌడ్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్కుమార్గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే జాతర మహోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. జాతర మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతుందని భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి అనుగ్రహం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ పెండ్యాల శ్రీనివాస్గౌడ్, నీళ్ల కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

**విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు**



బషీరాబాద్, మేజర్ న్యూస్ (మే 25)ః లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తాండూరు రూరల్ సీఐ అశోక్ కుమార్ అన్నారుఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు బషీరాబాద్ ఎస్. ఐ రమేష్ కుమార్ తన సిబ్బందితో పాటు ,స్థానిక వ్యవసాయ అధికారులు వెన్నెల, సూర్య ప్రకాష్ ల బృందం ఏక్మాయి గ్రామానికి వెళ్ళగా అక్కడ ఇద్దరూ వ్యక్తులు నకిలీ విత్తనాలు కలిగిన రెండు సంచులను తరలిస్తుండగా పట్టుకుని విత్తనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 415 కేజీలు విత్తనాలను రైతులకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇట్టి నకిలీ పత్తి విత్తనాలని దౌల్తాబాద్ మండలం వీర్లపల్లి గ్రామ స్తుడు అయిన వెంకట్రాములు దగ్గర నుంచి తీసుకొని వచ్చినట్లు గుర్తించి నట్లు పేర్కొన్నారు.

NOTICE
**IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR**
O.S.NO: 354 OF 2024

Between:
1). Smt. Bala Tripura Sundari Nemani W/o. Nemani Siva Sankara Prasad D/o. Late Sistla Bhavani Somayajulu Age 56 years, Occ : Housewife, R/o. H.No.12-13-705/17, Flat No.304, SS Heights, Nagarjuna Nagar, Tarnaka Secunderabad, Telangana - 500 017. 2). Mr. Sistla Somasundara Ramakant S/o. Late Sistla Bhavani Somayajulu Age 55 years, Occ : Private Employee R/o. Flat No.101, Block A, Raheja Vistas IDA Nacharam, Ranga Reddy, Telangana - 500 076. 3). Smt. Bhavani Kolluru W/o. Ravi Kolluru D/o. Late Sistla Bhavani Somayajulu Age 46 years, Occ : Housewife R/o. Flat No.42080, Janapriya Utopia, Attapur, Ranga Reddy, Telangana - 500 048. 4).Smt. Sistla Sai W/o. Appala Rama Surya Narayana D/o. Late Sistla Bhavani Somayajulu Age 44 years, Occ : Private Employee R/o. 3333, Jackrabbit CT Folsom CA 95630, United States of America ....Plaintiffs

A N D

1).The Tahsildhar Hayathnagar Mandal having office at Hayathnagar,
2). All Concerned …Defendants
To,
All Concerned …Defendant No.2

That the above named plaintiffs have filed a suit for declaration for declaring them as legal heirs and owners of the suit schedule property left by their mother Late Sistla Arundhati who died intestate on 26-07-2021, being their legal heirs and the said suit is posted for appearance on 10-06-2024 at 10.30 a.m. If any person/persons have any objections or interest in the subject matter are hereby directed to appear before the said Honourable court on the said date and time either by person or through counsel failing which the matter will be decided in your absence as per law.

SCHEDULE OF PROPERTY
All that the open plot no.794, admeasuring 289 sq.yds, equivalent to 242 sq.mtrs., forming part of S.No.201 (Part) old, New No.201/3, at Sahebnagar Kalan village and Panchayath, Hayathnagar, Ranga Reddy District and bounded by : -North : Road 40' wide South : Plot No.785 East : Plot No.795 West : Plot No.793
(BY THE ORDER OF THE COURT)
**N. Bhujanga Rao ,** Advocate
Flat No.101, Padmavathi Towers
Street No.19, Tarnaka
Secunderabad - 17

# ఎక్మో పెట్టి విమానంలో తీసుకొచ్చి చికిత్స చేసిన కిమ్స్ కడల్స్ వైద్యులు





హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆలౌట్ ఒక సీసా మొత్తం తాగేసిన 18 నెలల పాపను దేశంలోనే అత్యంత అరుదైన పద్ధతిలో..హైదరాబాద్ లోని కిమ్స్ కడల్స్ వైద్యులు ఛత్తీస్గఢ్ నుంచి విమానం లో తీసుకొచ్చి చికిత్స చేశారు. వైద్య బృందం ఆమెను మొదట రాయ్ పూర్ లోని ఆసుపత్రిలో ఎక్మోపై ఉంచి, తదుపరి చికిత్స కోసం హైదరాబాద్ కు విమానంలో తరలించారు. బాలికకు అరుదైన, అత్యంత సంక్లిష్టమైన చికిత్స అందించారు. అందు లో భాగంగా ఆమె ప్రాణాలను కాపాడటానికి గుండె, ఊపిరితిత్తులను బైపాస్ చేసేందుకు ఆమె మెడ దగ్గర కాన్యులాను అమర్చారు. మే 25 న ఛత్తీస్ ఘడ్ లోని భిలాయ్ ప్రాంతానికి చెందిన 18 నెలల పాప ప్రమాదవశాత్తు ఆలౌట్ సీసా మొత్తం తాగేసింది. ఆమె ఊపిరి అందక ఇబ్బంది పడుతుండటంతో తొలుత స్థానికంగా ఉన్న ఆస్పత్రికి, తర్వాత అక్కడినుంచి రాయ్పూర్ కు తీసుకెళ్లారు. ఆమెకు వెంటిలేటర్ అమర్చారు దాని సపోర్ట్ ఉన్నా ఆమె పరిస్థితి బాగుపడక పోగా, ఊపిరితిత్తులు మరింత పాడయ్యాయి. ఆమెకు సరిగా ఊపిరి అందలేదు. దాంతో రాయ్పూర్ ఆస్పత్రి వర్గాలు హైదరాబాద్ కొండాపూర్ లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిని సంప్రదించాయి.ఇక్కడి నుంచి ఇద్దరు ఇంటెన్సివిస్టులు, ఒక పెర్ఫ్యూజనిస్టు, ఒక కార్డియాక్ సర్జన్,ఐసీయూ నర్సు కలిసి రాయ్పూర్ కు విమానంలో వెళ్లారు. అక్కడ పరీక్షించిన తర్వాత పాపకు ఆలౌట్లోని హైడ్రోకార్బన్ల వల్ల కెమికల్ న్యూమోనైటిస్ అనే సమస్య తీవ్రంగా వచ్చిందని తెలిసింది. పాప శరీరానికి తగినంత ఆక్సిజన్ అందించడానికి వెంటిలేటర్ సరిపోకపోవడంతో, ఆమె కుడివైపు గుండె కూడా తీవ్రంగా దెబ్బతింటోంది.(సివియర్ రైట్ వెంట్రిక్యులర్ డిస్ఫంక్షన్ విత్ సివియర్ పల్మనరీ హైపర్టెన్షన్). దాంతో పాపకు ఎక్మో పెట్టి, ఆమె పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.ఎక్మోను రెండు విధాలుగా అమరుస్తారు. సాధారణంగా,కుడి తొడ వెయిను తొలగించి, డీ-ఆక్సిజనేటెడ్ రక్తాన్ని తీసుకుంటారు, ఆపై ఎక్మో ద్వారా ఆక్సిజనేషన్ తర్వాత కుడి ఇంటర్నల్ జుగులర్ వెయిన్ ద్వారా ఊపిరితిత్తులను బైపాస్ చేస్తారు. గుండె కూడా దెబ్బతింటే, అంతర్గత జుగులర్ వెయిన్ నుంచి డీ-ఆక్సిజనేటెడ్ రక్తం తీసుకుని, దాన్ని ఎక్మో ద్వారా ఆక్సిజనేట్ చేస్తారు. మొత్తం శరీరానికి సరఫరా చేయడానికి అయోటా ఆర్క్ ద్వారా తిరిగి ప్రవేశపెడతారు. సాధారణంగా, ఫెమోరల్ వెయిన్ నుంచి రక్తం తీసుకుని, దాన్ని శుద్ధిచేసి ఫెమోరల్ ఆర్టెరీకి తిరిగి పంపుతారు. ఇది కొంత సులభం. అయితే, ఈ సందర్భంలో, పాప బరువు కేవలం 10 కిలోలు మాత్రమే ఉన్నందున, ఎక్మోను మెడ వద్ద అమర్చారు. ఇది ఊపిరితిత్తులు, గుండె రెండింటి నీ బైపాస్ చేస్తుంది. ఈ విధానం చాలా అరుదు. ఈ ప్రొసీజర్ తర్వాత పాపను తొలుత రోడ్డు మార్గంలో రాయ్పూర్ విమానాశ్రయానికి, అక్కడినుంచి ఎయిర్ అంబులెన్స్ ద్వారా బేగంపేట విమానాశ్రయానికి తరలించారు. అక్కడినుంచి కొండాపూర్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పాపను 9 రోజుల పాటు వీఏ-ఎక్మో మీద పెట్టాక పరిస్థితి మెరుగుపడింది. అప్పుడు మరో ఐదారు రోజులు వెంటిలేటర్ మీద

## దేశంలోనే అత్యంత అరుదైన, సవాలుతో కూడిన చికిత్సా పద్ధతి



ఉంచారు. అనంతరం హైఫ్లో, లోఫ్లో ఆక్సిజన్ పెట్టారు. ఈ మధ్యలో ఇన్ఫెక్షన్ రావడంతో యాంటీబయాటిక్స్ తో చికిత్స చేశారు. 18 రోజుల చికిత్స తర్వాత పాప పూర్తిగా కోలుకుంది. అన్నిరకాలుగా బాగుండటంతో గురువారం ఆమె ను డిశ్చార్జి చేశారు.వీఏ లేదీ వీవీ ఎక్మోపై పిల్లలను పెట్టి ఒక చోటు నుంచి మరో చోటుకు తరలించడం అత్యంత అరుదు. అందులోనూ ముఖ్యంగా మెడ వద్ద కాన్యులా పెట్టి తరలించడం భారతదేశంలోనే అత్యంత అరుదైనది. గడిచిన ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా నమోదైన ఇలాంటి అతి కొద్ది కేసుల్లో ఇదొకటి. గుండె శస్త్రచికిత్సలు చేసిన తర్వాత పిల్లలకు ఎక్మో పెట్టడం కొంత సులభం. కానీ ఈ కేసులో మాత్రం పాపకు ఊపిరితిత్తులు ,గుండె కూడా కొంత దెబ్బతిన్నాయి. పాప వయసు బాగా తక్కువ. దాంతో మెడ వద్ద కాన్యులేషన్ ద్వారా ఎక్మో పెట్టడం, ఎలాంటి సమస్యలు లేకుండా రాయ్పూర్ నుంచి హైదరాబాద్ కు విమానం ద్వారా తరలించడం చాలా సంక్లిష్టమైనది, సవాళ్లతో కూడుకున్నది. ఇది మొత్తం వైద్యబృందానికి ఉన్న అసాధారణ నైపుణ్యం, కచ్చితత్వాలకు నిదర్శనం. ఈ సందర్భంగా కొండాపూర్ కిమ్స్ కడల్స్ ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం క్లినికల్ డైరెక్టర్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగాధిపతి డాక్టర్ పరాగ్ శంకర్రావు డెకాటే మాట్లాడుతూ, “బాలికకు ఇచ్చిన చికిత్స వల్ల ఆమె గుండె, ఊపిరితిత్తులకు తగినంత మద్దతు లభించింది. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు, అత్యున్నత నైపుణ్యం కలిగిన వైద్యబృందం వల్ల మాత్రమే ఆమెను ఎక్మో పెట్టి రాయ్పూర్ నుంచి విమానంలో హైదరాబాద్ విజయవంతంగా తీసుకురాగలిగాం. అనుభవజ్ఞులైన కార్డియాక్, వాస్క్యులర్ సర్జన్లు ఉండటంతో రక్తనాళాల్లోకి కాన్యులేషన్ సరిగ్గా జరిగింది. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో ఇలా మెడ ద్వారా కాన్యులేషన్ పెట్టి వీఏ-ఎక్మో పెట్టిన కేసులు ఆరు ఉన్నాయి. ఈ ఆస్పత్రిలో ఈ-పీసీఆర్ కూడా చేయగలరు. అంటే రోగిని ఎక్మో మీద పెట్టి, అదే సమయంలో కార్డియో రెస్పిరేటరీ మసాజ్ ఇవ్వగలరు. గడిచిన మూడేళ్ల లో మొత్తం 15 సార్లు ఎక్మో పెట్టాము. ఇది భారతదేశంలోనే ఊపిరితిత్తుల సమస్యలకు సంబంధించి అత్యంత ఎక్కువ సార్లు. మెరుగైన ఫలితాల కోసం రక్తనాళాలను కూడా పునరుద్ధరించగలం. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో చాలా అందుబాటు ధరల్లోనే ఎక్మో సేవలు అందుతాయి. లిటిల్ వన్ అనే ఫౌండేషన్ ద్వారా పేద రోగులకు ఆర్థిక సాయం కూడా అందిస్తాం. ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అన్ని రకాల రోగులకు అత్యున్నత స్థాయి చికిత్సలు అందుతాయనడానికి ఈ కేసు ఒక నిదర్శనం” అని ఆయన చెప్పారు. రాయ్పూర్ నుంచి పాపను తీసుకొచ్చిన బృందంలో పీఐసీయూ అధినేత డాక్టర్ పరాగ్ డెకాటే, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అవినాష్ రెడ్డి, కార్డియాక్ సర్జన్ డాక్టర్ సందీప్ జనార్ధన్, పెర్ఫ్యూజనిస్టు దయాకర్, మేల్ నర్సు దీపుమోనే, సర్జికల్ సిస్టర్ నాగశిరీష ఉన్నారు. ఇక్కడకు తీసుకొచ్చిన తర్వాత పాపకు కిమ్స్ కడల్స్ పీఐసీయూ బృందం, నర్సులు, ఇతర సిబ్బంది సాయంతో సమగ్ర చికిత్సలు అందినట్లు డాక్టర్ పరాగ్ డెకాటే వివరించారు. ఈ వైద్య నిపుణులందరి సమిష్టి కృషి వల్ల, ఐకాట్ సంస్థ అందించిన ఎయిర్ అంబులెన్స్ సేవల వల్ల, తల్లిదండ్రులు సహకారం వల్ల పాప పూర్తిగా కోలుకోగలిగింది.

# వెంకటాపురం, గోకుల్ నగర్ లోని ఓ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటారం డివిజన్ గోకుల్ నగర్లో నివాసం ఉంటున్న ప్రవీణ్ ప్రయివేట్ ఉద్యోగి ఇంట్లో ఇంటి నంబర్ 1-20-193, లో శనివారం 1-20 గంటలు ఉదయం షాట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిందని ఆల్వాల్ పి. ఎస్ కు ఇచ్చిన పిర్యాదులో యజమాని ప్రవీణ్ పేర్కొన్నారు.తన ఇంట్లోని ఓ బెడ్ రూమ్ లో షాట్ సర్క్యూట్ జరుగడం తో మంటలు లేచాయని ఆ మంటలు అతివేగంగా వ్యాపించడం తో మా దంపతుల ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్,చెక్కతో చేసిన ఆల్మరాలు, దుస్తులు కాలి పోయాయాన్ని,దీనితో పాటు 3.80లక్షల నగదు 30గ్రాముల బంగారం కూడా కాలిపోయిందని తాను పి. ఎస్. కు ఇచ్చిన పిర్యాదులో తెలిపారు. వీటితో పాటు 4 పాస్పోట్, లాండ్ డాక్యుమెంట్, ఇంకా ఎల్. ఐ. సి. బాండ్లు , ఐసీఐ సి. ఐ., పత్రాలు కాళిపోయాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న 135, డివిజన్ కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్, సంఘటనా స్థలికి వెళ్లి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకొని, వారికి సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో వారి వెంట బి. ఆర్. ఎస్. నాయకులు ప్రకాష్ గౌడ్, విజయ్ శంకర్, రాజు, జనార్ధన్, కలసి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కౌంటింగ్ విధులు

# సమర్ధవంతంగా నిర్వర్తించాలి

**మొదటి పేజి తరువాయి** :సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపునకు మొత్తం 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఉంటుందని, కౌంటింగ్ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు అందుబాటులో ఉండి సరి చేస్తారని తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అన్ని సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపుకు ప్రతి హాల్ లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని, రౌండ్ల వారీగా కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రతి టేబుల్ కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని ఆయన వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకంగా కౌంటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్లు రౌండ్ వారీగా ప్రతి రిపోర్ట్ ను ఎన్నికల అబ్జర్వర్లకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య ఉన్న ఏఆర్ఓ కు తెలుపాలని సూచించారు. కౌంటింగ్ హాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు అని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. కౌంటింగ్ హాల్ లో ఉండే ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై రోనాల్డ్ రోస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎలక్ట్రానిక్ మెషిన్ కౌంటింగ్ కి సంబంధించిన సందేహాలను నివృఎత్తి చేశారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పుల కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు సంబంధించిన ఆయా ప్రక్రియను ఆయన వివరించారు. కౌంటింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సిఈఓ, అడిషనల్ కమిషనర్ (యుబిడి) జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సునంద రాణి, ఏఆర్ఓ లు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు

**మొదటి పేజి తరువాయి** :వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, తమ సమస్యలని విన్నావించుకోవడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే. ఎస్.ఆర్ తగు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తన దృాఎష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల వెంకటేష్, దశరథ్, భిక్షపతి, అరుణ, సావిత్రి, వనజ, సన్ని లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు కె.యం ప్రతాప్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. యం ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూన్ 1వ తారీకున శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో తమ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. యం ప్రతాప్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్ఫీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బల్వంత్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# 'చౌడూరి' ఆణిముత్యాలతో వికాసం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : చౌడూరి నరసింహారావు రచించిన 'ఆణిముత్యాలు'వ్యక్తిత్వ వికాసాన్ని అందిస్తున్నాయి. ముఖ్యంగా యువతకు తమ లక్ష్యసాధనకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కవి తన వ్యక్తిగత జీవితంలో అనుభవాలను క్లుప్తీక రించి,సాంద్రీకరించి 4 పాదాల్లో సత్యాలను చెప్పిన తీరు గొప్పగా ఉంది. వ్యక్తి గత జీవితంలో క్రమశిక్షణ,సాధించిన విజయాలు,కుటుంబజీవితం,సామాజిక జీవితం చౌడూరి న రసింహారావు రచనలో ప్రతిఫలిస్తుంది. ఆధునిక సమాజంలో పద్యాలు,శ్లోకాలు అర్థంకాని సందర్భంలో సూటిగా తెలుగులో వాడుకభాషలో జీవిత సత్యాలను కవి తెలిపిన తీరు విస్మయపరుస్తుంది. సుమారు 410 ఆణిముత్యాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ప్రతి ఆణిముత్యం విలువైనదే. 90శాతం వ్యక్తిత్వ వికాసాన్ని తెలిపే ఆణిముత్యాలు ఉన్నాయి.ఒడి బడి గుడి త్రివేణి సంగమాలు..సమాజ పురోగమనానికి దోహదపడే ముఖ్యసాధనాలు/అనుకోకుండా నీకు లభించేది కాదు గెలుపు..అలవాటుగా దాన్ని మార్చుకుంటే నీ జీవితానికి అది కొత్త మలుపు...ఇలా వీరి కవిత్వం ఉంది.వ్యక్తిత్వ వికాసంతో సమాజ ఉన్నతి వీరి ఆణిముత్యాల కవితాత్మ!

## ప్రియకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో భవనానికి స్వల్ప అగ్ని ప్రమాదం

సిటీబ్యూరో,మేజర్న్యూస్: గుడిమల్కాపూర్‌లోని ప్రియ కాలనీలోగల ఓ మూడు అంతస్థుల భవనంలో ఆకస్మాత్తుగా ఏ.సి.లో షార్ట్ సర్క్యూట్‌వల్ల శనివారం ఉదయం 6.00నుంచి 7.00 గంటల సమయంలో ఆకస్మాత్తుగా దట్టమైన పొగలు రావడంతో, వెంటనే అపార్టుమెంట్ యాజమానులు అప్రమత్తంఅయి, స్థానిక పోలీసులకు తగిన సమాచారం ఇవ్వడంతో, స్థానిక పోలీసులు అగ్నిమాపక శాఖ అధికారులకు తగిన సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని, మంటలతోకూడి పొగను చల్లార్చడంతో భవనవాసులు ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,స్థానిక కార్పొరేటర్,బల్దియా మెహిదీపట్నం సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి కృష్ణామూర్తి,సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు సిబ్బందికూడ పాల్గొని,మంటలను అర్పడంలో తమ వంతు సహకారం అందించారు.



## అయోధ్యలోని శ్రీబాల రాముడిని దర్శించుకున్న సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్ దంపతులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్: అయోధ్యలోని శ్రీబాల రాముడి మందిరాన్ని నగరానికి చెందిన సంఘ సేవకుడు,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,ఆమె సతీమణి తోరల్ జాగిర్దార్‌లుకల్సి శ్రీబాల రాముడిని దర్శించుకుని,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి మందిర నిర్మాణంకోసం నాడు ఎంతో మంది సాధు,సంతులు,హిందూవులు తమ ప్రాణాలనుసైతం త్యాగం చేశారని,వారి త్యాగాలను గుర్తించి, భారత ప్రధాని నరేంద్ర మోడి అయోధ్యలో శ్రీబాల రాముడి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించడంలో ఎంతో కృషి చేయడం అభినందనీయమన్నారు.



## ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో ఫార్మాలిటికా ఎక్స్‌పో

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ హబ్ హైదరాబాద్లోని హైటెక్స్లో ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్లోని హైటెక్స్లో ఫార్మాలిటికా ఎక్స్పో నిర్వహించనున్నట్లు ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. ఈ ఎక్స్పోలో ఫార్మా మెషినరీ, ప్యాకేజింగ్, ల్యాబ్ ఎనలిటికల్, క్లీన్రూమ్, ఫార్మా ఇంగ్రిడియెంట్స్ విభాగాలలో తాజా ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలను ప్రదర్శించడానికి కీలకమైన వ్యాపార వేదిక ఇదన్నారు. పరిశ్రమల ప్రముఖులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు. పార్టిసిపెంట్లు నెట్వర్కింగ్లో నిమగ్నమై ఉంటారన్నారు. ఫార్మాస్యూటికల్ రంగాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఇది ఎంతగానో ఉపకరించనుందని తెలిపారు. ఇది పదో ఎడిషన్ అన్నారు. ఈ ఫార్మాలిటికా 2024లో దేశవ్యాప్తంగా ఉన్న వెయ్యికి పైగా బ్రాండ్లను ప్రదర్శించే రెండు వందలకు పైగా ఎగ్జిబిటర్ల భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇందులో ష్నైడర్ ఎలక్ట్రిక్, ఇంటిగ్రేటెడ్ క్లీన్రూమ్ టెక్నాలజీ, నికోమాక్ తైకిషా క్లీన్ రూంసొల్, క్లీన్ రూంసెంట్, ఇన్స్ట్రుమెంట్స్ కంపెనీ, అమీ పాలిమర్ తదితర ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్ బీడీఎంఏఐ, ఎఫ్ఓపీఈ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ తదితర అసోసియేషన్ల మద్దతును పొందిందన్నారు. వికసిత్ భారత్ ఆర్థిక బ్లూప్రింట్లోని ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల వృఎద్ధి విలువ ఆధారిత ఆవిష్కరణ, పరిశోధన, ప్రపంచ సరఫరా గొలుసుపై ఆధారపడి ఉంటుందన్నారు. నేషనల్ పాలసీ ఆన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ ఫార్మా మెడ్టెక్ సెక్టార్, ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలు పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ను విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఔషధాలపై ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్లో రూ. 90,658.63 కోట్లకు చేరుకోవడం, గతంతో పోలిస్తే 12.6 శాతం పెరుగుదల, రూ. ఎఫ్వై25లో బల్క్ డ్రగ్ పార్కును ప్రోత్సహించడానికి 1,000 కోట్లు కేటాయించడం నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. 2047 నాటికి యూఎస్ 450 బిలియన్ల డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యంతో ఉందన్నారు. పరిశ్రమ ఆర్థిక వృఎద్ధికి, ఉపాధి అవకాశాలకు ఆజ్యం పోస్తుందన్నారు. ఆర్ డీ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చడానికి డేటా అనలిటిక్స్, ఏఐ/ఎంఎల్ వంటి డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు.

### షాహిద్ వీర్ అర్జున్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన ఖటిక్ సమాజ్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ అధ్యక్షులు దేవ్‌రాజ్ సింగ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్: షాహిద్ వీర్ అర్జున్ వర్ధంతిని పురస్కరించుకుని బలిదాన్ దినోత్సవంలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ఖటిక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దేవ్‌రాజ్‌సింగ్ ప్రత్యేకంగా షాహిద్ అర్జున్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశ రక్షణలో అర్జున్ సింగ్ అందించిన సేవల గురించి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో లఖన్‌సింగ్,దేవంద్ర కుమార్ రామ్ సింగ్,టేకేదార్ తదితరులు పాల్గొని అర్జున్‌సింగ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

### సైదాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆరోగ్యం-పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్న్యూస్: మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ,నాంపల్లి కోర్టు,హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠ శాలలో ప్రత్యేకంగా ఆరోగ్యం-పరిశుభ్రతమీద ప్రత్యేక అవగాహన కార్యక్ర మం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి హోమ్ సూపరింటెండెంట్ నాగేశ్వం రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి,టీచర్ సుజాత, ఉమేష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు.

## మానసగీతం 'తులసీ' తీర్థం ..అక్షర కౌముది.. తులసీ వెంకట రమణాచార్యులు

ముషీరాబాద్,మేజర్న్యూస్ : తులసీ వెంకట రమణాచార్యులు వెలువరించిన కవిత్వం 'మానసగీతం'.ఇది తులసీ తీర్థమే!తల్లిదండ్రులు తులసీ ఆండాలమ్మ,శేషాచార్యులకు ఈ పుస్తకాన్ని కవి అంకితమిచ్చాడు. 51కవితల పుస్తకం ఇది. ఇల దేవత మాతృమూర్తియే(పే24)అని అమ్మపై ప్రేమను చాటుకున్నాడు కవి.తమ జీవితాన్ని శ్రమకే అంకితం చేసిన ధన్యజీవులు శ్రామికలు(పే32),ఈతి బాధలు తీరి ఇంటి ఇలవేల్పు దేవతగా ఏడుపాయల దుర్గమ్మ రక్షయే మాకు(పే47),ధర్మనిలయమే కాని ధర్మ సత్రం కాదు ,కారాదు నా ,దేశం (పే51)అని దేశభక్తిని చాటుడు కవి.అంతర్జాలం ఇది అంతుచిక్కని మాయాజాలం(పే63)..నెట్ పై కవిత్వం అందించాడు.వెలుగు జిలుగుల విధాత కూలీ అంటాడు కవి. గుంపుల మాధవరం కు చెందిన కవి తులసి వెంకట రమణా చార్యులు.ఆనంద్ బాగ్ మల్కాజ్‌గిరిలో అర్చకునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు ఈ కవి. అక్షర కౌముది...తులసి వెంకట రమణ చార్యులు!

కవితాప్రపంచంలో దూసుకువచ్చిన వేగుచుక్క విశ్వనాధుల పుష్పగిరి

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 7వ వార్షికోత్సవం నేడు..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కేవలం సానుకూల దృక్పథంతో రాసే కవిత్వాన్ని ముఖ్యంగా యువత అంతగా రుచించదు.అన్యాయాలు, ఆక్రం దనలు, ఆక లి కేకలు విన్పిస్తుంటే వారి మనసు ఊరికే ఉండలేదు. ఉద్య మబాట పడుతుంది. సమా జాభ్యు దయానికి ఓ అడుగు ముందుకు పడుతుంది. కొంతమంది యువకులు భావన నవజీవన బృందావన నిర్మాతల్లా ముందుయుగపు దూతల్లా సామాజిక వాతావరణంలోకి వేగుచుక్కలై దూసుకువస్తారు. తెలంగాణ ఉద్యమసమయంలో తెలంగాణలో కవిత్వం,పాట ప్రజల్ని ఉరికించింది. ఊపేసింది. స్తబ్దుగా ఉన్న అక్షరాన్ని అగ్నిపర్వతం చేస్తున్న దిగ ంబర కవితాప్రక్రియలో కవిగా నెట్‌జెన్లలో పేరుతెచ్చుకుంటున్న యువకుడు విశ్వనాధుల పుష్పగిరి.సమాజాన్ని సమాజ పోకడల్ని ప్రాపంచిక దృక్పథంతో సామాజిక విప్లవాన్ని, సాహిత్యాన్ని పలవరించే పుష్పగిరి చాలా తక్కువ కాలంలోనే సాహితీప్రపంచంలో తనదైన ముద్రవేసుకున్నాడు. శాశ్వితంగా నిలిచి వెలిగే కవిత్వాన్ని అందించాడు.నరమాంస భక్షణ 2012,కైవారం -2013కవితాసంకలనాలను వెలువరించాడు. గరిమనాభి పుస్తకం రాబోతుంది. 2017లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించాడు. విస్తృతంగా విశ్వక ర్మ సంస్కృతి సంప్రదాయాలను జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్నాడు.ప్రతియేటా విశ్వకర్మ లె జండరీ అవార్డులను ఇస్తూ విశ్వకర్మ సమాజంలోని ప్రతిభావంతులను గుర్తించి సమాజానికి పరిచయం చేస్తున్నాడు. నేడు 26మే- ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5గం.లకు పురస్కారాల కార్యక్రమాన్ని పుష్పగిరి నిర్వహిస్తున్నాడు.

### మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీని సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీ నగరానికి విచ్చేసిన సందర్భంగా శనివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ తరుణ్ మెహతా,ముఖేష్ జైన్ చౌహాన్, శ్రీరాంరెడ్డి, బి.జె.పి.ఉపాధ్యక్షులు రాహుల్‌జీ కొఠారిలు మర్యాద పూర్వకంగా సి.ఎం. మోహన్ యాదవ్‌జీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

### నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్టకొమ్మను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ ఆలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 1.11కేవీ ఆలీప్ ఓహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 03.00 నుండి 04.30 వరకు 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 11కేవీ అలీప్ కేబుల్ ఫీడర్ పరిధిలోని ఆలీప్ మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఇందుకు ప్రజల సహకరించాలని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శేరి అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని పడమటి తండాకు చెందిన ఆరుగురు కొర్ర గోపాల్, లాలు, అంజా, పెద్ద అంజా, లక్ష్మణ్, బాల్వాలు ఈనెల 22న వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఆదేశానుసారం ఆయన తండ్రి చల్లా రాంరెడ్డి ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి ఒకొక్కక్కరికి రూ. 5వేల చొప్పున మొత్తం నగదు రూ. 30 వేలు ఆర్థిక సహాయం చేశారు.

## ఊరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి మేజర్ న్యూస్ :** కేశంపేట గ్రామానికి చెందిన కంకెల్ల మల్లేష్ వయసు 24 సంవత్సరాలు గల వ్యక్తి తన బాబాయ్ అయిన నాగరాజు దగ్గర పెరిగాడు. అయితే గత కొంతకాలంగా తన ప్రేమ వివాహంపై ఇంట్లో వాళ్ళు మందలించడంతో మనస్థాపనకు గురైనాడు. బాబాయ్ వాళ్ళు వేరే ఊర్లో తేరుకు వెళ్లగా మధ్యాహ్న సమయంలో ఇంటి లోపల ఉరి వేసుకొని చనిపోయాడు. తన బాబాయి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రెవల్లి పోలీస్ ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగుమందు తాగి మహిళా బలవన్మరణం



**రేవల్లి మేజర్న్యూస్:** రేవల్లి గ్రామానికి చెందిన తప్ప బంగారమ్మ 43 సంవత్సరాల మహిళా తన భర్త వెంకటస్వామి ఇరువురు తరచుగా గొడవపడేవారు, అదేవిధంగా శుక్రవారము సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇరువురు ఇద్దరు భార్యాభర్తలు కూలి డబ్బుల విషయంలో కూడా గొడవ పడగా, భర్త డబ్బులు లేవని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి భార్య తనతో నేను పురుగుల మందుతాగాను నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్ళు అని చెప్పడంతో వెంటనే వెంకటస్వామి, తన భార్య బంగారమ్మను రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చరు, చికిత్స పొందుతూ తెల్లవారుజామున సమయంలో మరణించింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారని, కొడుకు ఆంజనేయులు ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసినట్టు రెవల్లి ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. అలాగే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్టు చెప్పారు.

## పిడుగు పడి పశువు మృతి



**వెల్దండ.** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నుండి రాత్రి వరకు విచిన గాలులు. వర్షం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన ద్యాప చంద్రారెడ్డి చంద్రారెడ్డి కి చెందిన పశువు పిడుగు పడి మృతి చెందింది. పశు వు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా పలువురి రైతుల పశువులు కోల్పోతున్నారని ప్రభుత్వపరంగా వీరికి ఆర్థిక సహాయం అందించాలని మండల రైతులు కోరుతున్నారు

# సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

### : సిఐటియు రాష్ట్ర నాయకులు గోపాల్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శనివారం సిఐడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలు అంశంపై ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందని. పెట్టుబడుదారుల లాభాలే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. పని గంటలు పెంచి కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. యాజమాన్యాలే కార్మిక సంఘాలను శాసించే స్థాయికి పాలకులు యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కురుమూర్తి, చంద్రకాంత్, గాలన్న, రాజకుమార్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ నారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబ్‌పేట మేజర్న్యూస్:** నవాబ్‌పేట మండలపరిధిలోని తీగలపల్లి గ్రామానికి బీఆరెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నారాయణ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల అమలుపై తమ గ్రామంలో పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తామని గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుకు కృషి చేస్తామని వైస్ ఎంపీపీ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీమయ్య చెన్నయ్య భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకై నడుం బిగించిన ఎస్ఐ





**ఐజ మేజర్ న్యూస్ :** పట్టణ ఎస్సై విజయ్ భాస్కర్ శనివారం ప్రజల రక్షణకై నడుం బిగించాడు అయిజ గద్వాల్ రోడ్డు నందు భారత్ మాల సిక్స్ లైన్స్ దగ్గర అనేక చోట్ల చాలా లోతుగా గుంతలు పడ్డాయి వాహనదారులు ఎన్నోమార్లు ప్రమాదాలకు గురైన సంగతి తెలుసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ స్పందించి ప్రమాదం జరగకుండా నివారించేందుకు పెద్ద ఎత్తున అ గుంతలకు మొరం వేయించి డోజర్ తో చదును చేయించాడు ఈ విషయమై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రి వేళల్లో గుంతలు పడిన రోడ్డుమీద వాహనదారులు ప్రమాదాల గురై వికలాంగులుగా మారారని అలాగే కొన్ని సందర్భాల్లో ఆ రూట్లో ప్రాణాలు విడిచిన వైనం చూసాము ఇలాంటి సేవ చేసేందుకు ముందుకు వచ్చిన ఆయనను పలువురు అభినందించారు.
ఆయన వెంట ఏ ఎస్ ఐ జయన్న తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్‌లో మెరిసిన వనపర్తి జిల్లా వాసి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో భాగంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్‌లో సింగిల్స్, డబుల్స్‌లో గంధం సంతోష్ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గంధం విష్ణుమూర్తి, లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు సంతోష్ హైదరాబాద్ లోని ప్రముఖ బ్యాడ్మింటన్ సెంటర్లో కోచింగ్ తీసుకుని తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో ఎన్నో బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన అండర్ 17, 19 బ్యాడ్మింటన్ పోటీలలో సత్తాచాటి ప్రతిభ కనబరిచడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పలువురు అభినందించారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న యూజీ పరీక్షలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ప్రశాంతంగా యూజీ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎల్ ఎన్ ఆర్ ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, శాంతి నగర్ పరీక్షా కేంద్రంలో రోజు ఉదయము %××% సెమిస్టర్ పరీక్షకు 185 విద్యార్థులకు గాను 167 మంది ,మధ్యాహ్నం 175 విద్యార్థులకు గాను 168 మందివిద్యార్థులు హాజరయ్యారని,25 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ డా %ూ% రవికుమార్ అన్నారు.

## లూజ్ విత్తనాలు కొనకండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లేకల్ కొంకల గ్రామంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాధా నిర్వహించారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ అధికారి మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచిలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరనే విత్తనాలు తప్పనిసరిగా రసీదు కూడా తీసుకోవలెను. ఎవరైనా గ్రామాలలో విత్తనాలు అమ్ముతుంటే మాకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోఏఈఓరవీందర్ రెడ్డి విమల రైతులు పాల్గొన్నారు.

## వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ప్రధానం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామానికి చెందిన వెన్న ఈశ్వరప్ప ప్రభుత్వ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని గత కొన్ని ఏళ్ల నుంచి అర్బన్,రూరల్ ఏరియాలలో పేద ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవను గుర్తించి మదర్ థెరిస్సా యూనివర్సిటీ ఆస్ట్రేలియా వారు శనివారం బెంగళూరు లో వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎలైట్,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చార్టర్డ్ సెక్రటరీగా, మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస శిక్షకునిగా,రాష్ట్ర వీరశైవ లింగయత్ గౌరవ అధ్యక్షునిగా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## దామరగిద్ద మండలంలో పర్యటించిన కలెక్టర్





**నారాయణపేట, మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం జిల్లాలోని దామరగిద్ద మండలంలో పర్యటించారు. మండలంలోని ఉడ్మల్ గిద్ద, కాన్ కుర్తి బాలికల ప్రాథమిక పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, లోకుర్తి, ఆశన్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యావారిపల్లి పాఠశాలతో పాటు దామరగిద్ద మండల కేంద్రంలోని సి పి ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నెలాఖరులోపు పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద మండల మహిళ సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫాం ల స్టిచ్చింగ్ ను పరిశీలించారు. యూనిఫాంలను వీలైనంత తొందరగా కుట్టాలని మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎంపీడీవో, పీఆర్ ఏ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గొంతు వాపు టీకాల పంపిణీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** ఆరోగ్య వంతమైన పశు సంపద కోసం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని మండల పశు వైద్య అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. 25.న శనివారం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామం లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొంతు వాపు, జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు 41మంది రైతులు ఎద్దులు, ఆవులు 96, గేదెలు 128 మొత్తం 224పశు వుల కు చేయనైనది. రైతులు పొలాలు, పంటలు సాగు తో పాటు ప్రతీ ఒక్కరూ పశు సంపద ను పెంచుకొని ఆర్థికము గా ఎదగాలన్నారు. ప్రకృతి సహకరించక పంటలు దిగుబడి లేక నష్టం కలిగినా పశువుల సంపద ద్వారా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (%ఎశ్రీశీజూ%. వరప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ (%ూయి%) లతీఫ్, ఓ ఎస్ రవి కిరణ్ పాల్గొన్నారు.

## అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు, అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలని కిసాన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శాంతినగర్ లోని కొందరు డీలర్లు ఎమ్మార్పీ రేటకంటే అధిక ధరలకు అమ్ముతున్నారు అని అన్నారు. యూఎస్ కంపెనీకి చెందిన 7067 అనే పతి రకాన్ని 864 రూపాయలకు ఇవ్వాల్సింది పోయి 1500 నుంచి 1800 రూపాయలకు అమ్ముతున్నారని ఆయన అన్నారు. అధిక ధరలకు అమ్ముతున్న మన గ్రోమోర్ కంపెనీ పై వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. డిమాండు ఉన్న కంపెనీలను తీసిపెట్టి డిమాండ్ లేని కంపెనీలను రైతులకు అంటగడుతున్నారని అన్నారు. సీజన్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మవచ్చు అనే ఉద్దేశంతో ఇలా డీలర్లు చేస్తున్నారని ఆవేదన చెందారు. సమావేశంలో పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి,ఐతుకన,పచ్చర్ల కుమార్,లక్ష్మీపతి, సుధాకర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని

## ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి



**చారకొండ,, మేజర్న్యూస్:** ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు మెడికల్ కిట్లు మంచినీళ్లు టెంట్లు దూర ప్రాంతాల్లో ఉన్న పని ప్రదేశానికి వాహన సౌకర్యం కల్పించాలని అన్నారు. కూలీలకు భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని కూలీలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అణగారిన వర్గాల స్వరం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్

**- తెలంగాణ సాయుధ పోరాట యోధులు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి - ఘనంగా ఇప్టా 81 వ వ్యవస్థాపక దినోత్సవాలు**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :భారతదేశ సాంస్కృతిక చరిత్రలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) ప్రత్యేక స్థానం కలిగి ఉందని, అన్యాయాలకు వ్యతిరేకంగా స్వరం పెంచడం లక్ష్యంగా పెట్టుకొని అణగారిన వర్గాల వాణిగా నేటికీ పని చేస్తుందని ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి తెలిపారు. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్, ఇప్టా రాష్ట్ర కార్యాలయం వద్ద శనివారం ఇప్టా (ప్రజా నాట్య మండలి) 81 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్బంగా ఇప్టా పతాకాన్ని కందిమళ్ల ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో కళాకారులు పాడిన పాటలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ సందర్బంగా కందిమళ్ల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... దప్పు, పాటలు, నాటకాల, జానపదాల ద్వారా ఇప్టా ప్రజలలో సాంస్కృతిక చైతన్యం తీసుకవచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో, చారిత్రిక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనేలా పౌరులను ప్రోత్సహించడం, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి గట్టిగా కృషి చేసిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజా నాట్యమండలి పైన ప్రభుత్వం విపరీతమైన నిర్బంధకాండను సాగించిందని, 'మాభూమి' నాటకాన్నీ, పాటలను, జానపదులను కార్యక్రమాలను నిజాం ప్రభుత్వం అణచివేసిందని అయన గుర్తు చేసారు. 1943 సంవత్సరంలో ఆనాటి నాటక, చలన చిత్ర దిగ్గజాలు బాలరాజ్ సహానీ, సలీల్ చౌదరి, పృథ్వీరాజ్ కపూర్, కె.ఏ. అబ్బాస్, శంభో మిత్ర, పండిట్ రవి శంకర్, ఆనంద్ శంకర్, కైఫీ అజ్మి, ఏ.కె. హంగల్ లాంటి మహానుబాహుల సారథ్యంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు భారత దేశంలో ఇప్టా సాహిత్యం, చరిత్ర, సినిమా, సంగీతం, సంస్కృతి మరియు రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తువస్తుందని అన్నారు. అనేక ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను ఇప్టా తమ పాటలు, నాటకాలు, కళారూపాల ద్వారా ప్రచారం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ప్రగతిశీల కళాకారులు తమ సృజనాత్మక కళారూపాలతో ఇప్టా సాంస్కృతిక మేల్కొలుపు వారసత్వాన్ని ముందుకు సాగించాలని కందిమళ్ల ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి అధ్యక్షులు కె. శ్రీనివాస్, రాష్ట్ర నేతలు కె. లక్ష్మి నారాయణ, కె. ఉప్పలయ్య, సైదులు, విజయ్, దప్పు వెంకన్న, ఎర్ర వెంకటేష్, అలెట స్వామి, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బి. స్టాలిన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విలాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బోధనాస్పత్రుల్లోని వైద్యులను బదిలీ చేయాలి - డిఎంఈకి వినతి పత్రం అందజేసిన వైద్యులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఉన్న బోధనా ఆస్పత్రిలో ఒకే చోట 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న వైద్యులను ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేశారు...ఈ మేరకు కోఠిలోని డీఎంఈ కార్యాలయంలో డీఎంఈని వైద్యులు కలిసి ఏళ్లుగా పాతుకుపోయిన వైద్యులనుబదిలీ చేయాలంటూ వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వైద్యులు మీడియాతో మాట్లాడుతూ కొందరు వైద్యులు అసోసియేషన్ ముసుగులో బదిలీ కావాల్సిన వైద్యులు బదిలీ కాకుండా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని వారిని గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వారి ఆగడాల మితిమీరి పోయిందన్నారు.. ఈ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వైద్యుల బదిలీలను వెంటనే ప్రారంభించాలని వారి డిమాండ్ చేశారు.. ఈ విషయమై శాఖ మంత్రి, హెల్త్ సెక్రటరీకి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.. ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీలు జరగకపోవడంతో మిగతా వైద్యులకు అన్యాయం జరగడంతో పాటు తీవ్ర మనోవేదానికి గురవుతున్నారన్నారు.. వెంటనే గత ప్రభుత్వంలో విడుదల చేసిన జీవో నెంబర్ 48ను రద్దు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి శేఖర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంబశివరెడ్డి, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ బెంజమెన్, డాక్టర్ మూశాఖాన్, డాక్టర్ అజామ్, డాక్టర్ జగతి, డాక్టర్ అరుణ, డాక్టర్ కవిత , డాక్టర్ శకుంతల, డాక్టర్ అమరావతి, డాక్టర్ ఎం కవిత, డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## "ఆచరాణాత్మక ప్రాప్యత" పై కేంద్రీకరణతో ఎల్విపిఇఐ గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే (జిఎడి) 2024ను నిర్వహించింది





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆచరణాత్మక ప్రాప్యతపై కేంద్రీకరించి సమగ్ర డిజిటల్ పరిసరాలను సమర్థిస్తూ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ మరియు హల్లోఎ11వై కమ్యూనిటీ సంయుక్తంగా గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే (జిఎడి) 2024ను నిర్వహించారు.

కార్యక్రమంలో 125 మందికి పైగా పాల్గొన్నవారిలో దృష్టి పునరావాస మరియు సాంకేతిక నిపుణులు, దృష్టి వైకల్యాలున్న వ్యక్తులు, వారి కుటుంబాలు, మరియు రంగంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న ఇతర నిపుణులు ఉన్నారు. అందరికీ మరింత సమగ్రమైన డిజిటల్ వాతావరణాన్ని రూపొందించడానికి వీలు కల్పిస్తూ, మరింత అందుబాటులో ఉండగల వెబ్‌సైట్‌లు, ఈ-కామర్స్ సైట్‌లు మరియు పిడిఎఫ్ లు రూపొందించడంలో విలువైన అంతర్దృష్టులను పాల్గొన్నవారికి ఈ కార్యక్రమం అందించింది. ఇది అర్థవంతమైన సంభాషణ మరియు సహకారానికి వేదికగా ఉపయోగపడింది.

"హల్లోఎ11వై కమ్యూనిటీ సహకారంతో ఇటువంటి విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉన్నది. నిపుణులను మరియు వాటాదారులను ఒకచోటికి తీసుకురావడం ద్వారా మేము ప్రాప్యత గురించిన సంభాషణను ముందుకు తీసుకువెళ్లడం మరియు మరింత సమగ్ర సమాజం దిశలో స్పష్టమైన చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము," అన్నారు డా బ్యూలా క్రిస్టీ, నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ %- % విజన్ రీహాబిలిటేషన్, ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్.

గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే అనేది డిజిటల్ డిజైన్ మరియు అభివృద్ధి అన్ని అంశాలలో అందుబాటుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం గురించి కీలకమైన జ్ఞాపికగా పనిచేస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంచడమే కాకుండా అందరికీ మరింత సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మించే దిశలో దృఢమైన చర్యలను ప్రేరేపిస్తాయి.

కార్యక్రమంలో బారియర్ బ్రేక్, ఎపెక్స్ కోవాంటేజ్, గ్రెయిల్మేకర్ ఇన్నోవేషన్స్, హల్లోఎ11 వై, మరియు డిజిటల్ఎ11 వై నుంచి విభిన్న వక్తలు ఉపన్యాసాలు వెలువరించారు. ప్రాప్యతపై తమ నైపుణ్యం మరియు అంతర్దృష్టులను ఈ విశిష్ట వక్తలు పంచుకున్నారు, సమగ్ర సమాజాన్ని నిర్మించడంలో లోతైన అవగాహనకు గణనీయంగా తోడ్పడ్డారు. ఉపన్యాసాలలో ఈ క్రిందివికూడా ఉన్నాయి: కృత్రిమ మేధస్సు (ఎఐ) ద్వారా వెబ్-ప్రాప్యతను సాధికారం చేయడం సమీర్ ఒక యూఎక్స్ డిజైనర్ మరియు ప్రాడక్ట్ ఇన్నోవేషన్ కన్సల్టెంట్. ఆయనకు వివిధ పరిశ్రమలలో 17 సంవత్సరాల అనుభవం ఉన్నది. ఎఆర్/విఆర్ ఇంటరాక్షన్ మరియు డేటా ఎన్క్రిప్షన్లలో ఆయనకు పేటెంట్లు ఉన్నాయి. ఆయన అంతర్జాతీయంగా పురస్కారాలు పొందిన డిజైనర్ మరియు రచయిత. షాపిఫై వెబ్‌సైట్‌లను సరిదిద్దడంలో అందుబాటు సవాళ్లను పరిష్కరించడం షాపిఫై వెబ్‌సైట్‌ల పరంగా వెబ్ అందుబాటు సంబంధించిన క్లిష్టమైన సమస్యలను ప్రేమ్ నవాజ్ పరిశోధించారు. విభిన్న వినియోగదారుల సమూహాలు ఎదుర్కొంటున్న అడ్డంకులను అర్థం చేసుకోవడం నుంచి సమర్థవంతమైన పరిష్కార వ్యూహాలను అమలు చేయడంవరకు, పాల్గొన్నవారు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో చేరిక మరియు సమ్మతిని నిర్ధారించడానికి విలువైన అంతర్దృష్టులు మరియు ఆచరణాత్మక పరిష్కారాలను పొందారు.

## ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ కార్యశాల



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు సమాజానికి మూల స్తంభాలు . తరతరాలుగా పిల్లలను ఉన్నత స్థాయిలో ఉన్నతీర్చిదిద్దుటలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం. సమర్థవంతమైన ఉపాధ్యాయుడిగా ఉండడానికి చాలా కృషి, అంకిత భావం అవసరం.అంకిత భావంలో, శ్రద్ధాసక్తులతో పని చేయాలంటే ఉపాధ్యాయులకు తగిన శిక్షణ అవసరం. ఈ శిక్షణ తరగతులు నిర్వహించుటకు ఉన్నత స్థాయిలో జరుగుతున్న కార్యశాలలో ఆర్ పి ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు చక్కని తర్ఫీదు నిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులు 2024-25 సంవత్సరానికి గాను నారాయణ పాఠశాలల యాజమాన్యం దిల్సుఖ్నగర్ బ్రాంచిలో తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రతిరోజు గోపాల్ రెడ్డి ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ఆర్ మరియు డి శివరంజనీ, తెలంగాణ పదవ తరగతి ఇన్చార్జ్ ముంతాజ్, హెచ్ ఎస్ రఫీ, మనోహరారెడ్డి, ఆజాద్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ ఉపాధ్యాయులను పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తున్నారు. ఉపాధ్యాయులకు కావలసిన మౌళిక సదుపాయాలను ఏవో కిరణ్ కుమారి





హైదరాబాద్ పర్యటనలో ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. మోహన్ యాదవ్ జీని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మేజర్ న్యూస్, జుబ్లీహిల్స్

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072